క్లుప్తంగా

## ప్రజలకు అందుబాటులో ఉండాలి



రాయికల్‌లో నివాళి అర్పిస్తున్న జీవన్‌రెడ్డి

రాయికల్‌: జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశావహులంతా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని మాజీమంత్రి జీవన్‌రెడ్డి సూచించారు. శనివారం రాయికల్‌లో పట్టణ కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి రత్నాకర్‌రావు జయంతి వేడుకలు నిర్వహించగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పనిసరిగా స్థానిక ఎన్నికల్లో అవకాశాలు వస్తాయని, ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గోపి రాజిరెడ్డి, తంగెళ్ల రమేశ్‌, మహేందర్‌గౌడ్‌, మహిపాల్‌రెడ్డి, మ్యాకల రమేశ్‌, తిరుపతి, హరీశ్‌రావు, జలేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారి

కథలాపూర్‌: వృత్తి విద్యా కోర్సులతో విద్యార్థులకు త్వరగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని సమగ్ర శిక్ష అభియాన్‌ ఫీల్డ్‌ ఆఫీసర్‌ బాలరాజు అన్నారు. శనివారం కథలాపూర్‌ మోడల్‌స్కూల్‌, జూనియర్‌ కళాశాలలో వృత్తి విద్యా కోర్సు చదువుతున్న విద్యార్థులకు రిటైల్‌ రంగాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదుల్లో చదువుకున్నవాటిని క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలిస్తే త్వరగా అవగాహన వస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ అనిత, ట్రైనర్‌ నాగరాజు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో అందించాలి



రికార్డులు పరిశీలిస్తున్న డీఐవో

సారంగాపూర్‌: పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో అందించాలని జిల్లా ఇమ్యూనైజేషన్‌ అధికారి డాక్టర్‌ శ్రీనివాస్‌ పేర్కొన్నారు. శనివారం సారంగాపూర్‌ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పిల్లలకు నిర్ణీత గడువులో టీకాలను అందించాలని తెలిపారు. టీకాలను సరైన ఉష్ణోగ్రతలో పీహెచ్‌సీలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. సమావేశంలో మండల వైద్యాధికారి డాక్టర్‌ రాధారెడ్డి, సీహెచ్‌వో కుద్దూస్‌, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో ఫ్యాన్లు, ట్యూబ్‌లు ధ్వంసం



ధ్వంసమైన నల్లాలు పరిశీలిస్తున్న పోలీసులు

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్‌ మండలం పొలాస జిల్లా పరిషత్‌ ఉర్దూ మీడియం పాఠశాలలో సెలవుదినాలు కావడంతో పాఠశాలలో సామగ్రిని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. పాఠశాలలోని స్కూల్‌ గేటు తాళాలు పగులగొట్టి నల్లాలు, ఫ్యాన్లను, బోర్‌వెల్‌ వైర్లను ధ్వంసం చేశారు. అలాగే క్లాస్‌రూమ్‌ల్లో లైట్లు, ఫ్యాన్లు కూడా ధ్వంసం చేశారు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్‌ శ్రీనివాస్‌ పోలీసులకు సమాచారం అందించడంతో పాఠశాలను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

## లంబాడిపల్లిలో ‘కార్పం’ షూటింగ్‌ సందడి

మల్యాల: మండలంలోని లంబాడిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో శనివారం కార్పం చిత్రం యూనిట్‌ సందడి చేసింది. రాకేశ్‌ రెడ్డి డైరెక్టర్‌గా రూపొందిస్తున్న చిత్రం లంబాడిపల్లిలోని పొలాలు, గ్రామ శివారులోని పల్లె అందాలను చిత్రీకరించారు.



గంభీర్‌పూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జగిత్యాలరూరల్‌: జాబితాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మల్లాపూర్‌లో సద్దుల బతుకమ్మ సంబరాల్లో మహిళలు, యువతుల సందడి



మల్యాల మండలం పోతారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## ఘనంగా సద్దుల బతుకమ్మ

జగిత్యాలరూరల్‌/మల్యాల/కథలాపూర్‌/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్‌/సారంగాపూర్‌: జగిత్యాలరూరల్‌ మండలంలోని పలు గ్రామాలు, మల్యాల మండలంలోని పోతారం, ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాలు, మల్లాపూర్‌ మండలంలో, కథలాపూర్‌ మండలంలోని పలు గ్రామాలు,సారంగాపూర్‌, బీర్‌పూర్‌ మండలాల్లోని పలు గ్రామాల్లో శనివారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ రంగుల పూలతో బతుకమ్మలు పేర్చి, సంప్రదాయ వస్త్రాలు ధరించి, మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. డీజే పాటలు, కోలాటం, చప్పట్లతో బతుకమ్మ ఆడుతూ, సంబరాలు చేసుకున్నారు.



ఇబ్రహీంపట్నంలో బతుకమ్మ ఆడుతున్న ఆర్యవైశ్య మహిళలు



చింతకుంటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రాయికల్‌లో బతుకమ్మ ఆడుతున్నమహిళలు



పెంబట్లలో పెద్ద బతుకమ్మ వద్ద మహిళలు



# ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్‌ శతాబ్ది ఉత్సవాలు



ఇబ్రహీంపట్నంలో శతాబ్ది ఉత్సవాలు



కోరుట్లరూరల్‌: పదసంచాలన్‌లో స్వయంసేవకులు

కోరుట్ల: పట్టణంలో ఆర్‌ఎస్‌ఎస్‌ శతాబ్ది వేడుకలు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మంది స్వయం సేవకులతో పద సంచలన్‌ నిర్వహించారు. పట్టణంలోని దుర్గా దేవాలయం నుంచి ప్రారంభమై నంది చౌరస్తా, కార్గిల్‌ చౌక్‌, బస్‌స్టాండ్‌ నుంచి శాఖ గ్రంథాలయం మీదుగా తిరిగి కాలేజ్‌ గ్రౌండ్‌ దుర్గా దేవాలయం వరకు చేరింది. కార్యక్రమంలో పూర్ణ గణవేష్‌, స్వయం సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

బుగ్గారం: రాష్ట్రీయ స్వయం సేవక్‌ శతాబ్ది ఉత్సవాలను బుగ్గారంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా సహకార్యవాహ సాయిమధుకర్‌ మాట్లాడుతూ సంఘం ఏర్పాటు జరిగి వందేళ్ల విజయవంతంగా పూర్తిచేసుకోవడం గొప్ప విషయమన్నారు. ఇన్నేళ్లుగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ఎంతో మార్పును తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఆర్‌ఎస్‌ఎస్‌ కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌: హిందుత్వ జీవనవిధానం.. విశ్వశాంతికి ఆధారమని అని రాష్ట్రీయ స్వయం సేవక్‌ సంఘ్‌ జగిత్యాల జిల్లా సంఘటన ప్రముఖ్‌ గుర్రాల ప్రేమ్‌కుమార్‌ అన్నారు. శనివారం రాత్రి మల్లాపూర్‌ మండలంలోని చిట్టాపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్‌ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో అందె ఉదయ్‌కుమార్‌,విష్ణువర్ధన్‌రాజు, అందె సత్యం, జనార్దన్‌, నవీన్‌, నరేందర్‌, గణేష్‌, నాగ శ్రీనివాస్‌, భాస్కర్‌, మహేష్‌ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: ధర్మాన్ని రక్షించుకోవాలని, శక్తివంతమైన హిందూ సమాజం ఉంటే విజయం సాధిస్తామని రాష్ట్రీయ స్వయం సేవక్‌ సంఘ్‌ ప్రాంత సహ సద్భావన ప్రముఖ్‌ గోనె భూమయ్య అన్నారు.మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం రాష్ట్రీయ స్వయం సేవక్‌ సంఘ్‌ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నల్ల రమేష్‌, ఆర్‌ఎస్‌ఎస్‌ ప్రముఖులు మట్టెల రాము, మారుతి, గడ్డం మహేశ్‌,బత్తులశ్రీనివాస్‌, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సారంగాపూర్‌: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా గ్రామాల్లో ఎగరాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. శనివారం బీర్‌పూర్‌ మండలం కొల్వాయిలో బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బీజేపీ జెండా ఎగురవేయడానికి మోదీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పాత రమేష్‌, మండల అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రావణి

**బీజేపీ నాయకుల సమావేశం**

మల్యాల: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఎన్నికల సమాయత్త సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీటీసీలు, ఎంపీటీసీ స్థానాలు కై వసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో మల్లేశం, శివరాజ్‌, వెంకట స్వామి, ప్రసాద్‌, రమేశ్‌,మహిపాల్‌ పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా సుజాత



కవితతో దొనకొండ సుజాత

కోరుట్ల: పట్టణానికి చెందిన దొనకొండ సుజాత తెలంగాణ జాగృతి జగిత్యాల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సుజాతకు శనివారం నియామక పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షురాలిగా తనను నియమించటం పట్ల సుజాత హర్షం వ్యక్తం చేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో తెలంగాణ జాగృతి మహిళా విభాగం బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## బాబోయ్‌ కుక్కలు



రోడ్డుపై గుంపుగా తిరుగుతున్న కుక్కలు

మేడిపల్లి: భీమారం మండల కేంద్రంతో పాటు, మండల వ్యాప్తంగా వీధి కుక్కలు బెడదా రోజురోజుకు తీవ్రమవుతోంది. దారి వెంట వెళ్లే పాదచారులు, వాహనదారులపై దాడులకు తెగబడుతున్నాయి. భీమారం మండల కేంద్రంలో ఇటీవల దారివెంట వెళ్తున్న ఓ వాహనదారుడి పై సుమారు శునకాలు దాడికి ప్రయత్నించగా స్థానికుల సహాయంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. దాడి సమయంలో వాహనదారుని బైక్‌ పై ఆయన భార్య, రెండేళ్ల పాప ఉన్నారు. ఇదివరకు రాత్రివేళలు, వేకువజాముల మాత్రమే దాడి చేసేవి. కానీ ఇప్పుడు ఏ సమయంలోనైనా దాడికి వెనకాడటంలేవు. వారం క్రితం కమ్మరిపేటలో ఆకునూరి రాజం, ఉరుమట్ల రాజం లపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. పది రోజుల క్రితం వెంకట్రావుపేటలో స్కూల్‌కి వెళ్తున్న విద్యార్థులపై కుక్కలు దాడికి ప్రయత్నించాయి. అధికారులు స్పందించి కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## దుర్గాదేవీ నిమజ్జనం



సారంగాపూర్‌: బీర్‌పూర్‌ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం దుర్గాదేవి నిమజ్జనం అంగరంగా వైభవంగా జరిగింది. తుంగూర్‌లో భవాని దీక్షాపరులు, మహిళలు భజన కార్యక్రమాలతో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.



కథలాపూర్‌: మండలంలోని బొమ్మెన గ్రామశివారు వాగులో నుంచి ఇసుకను అక్రమార్కులు యథేచ్ఛగా ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ఇసుకను తరలిస్తే భూగర్భజలాలు అడుగంటిపోతాయని స్థానికులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి అక్రమంగా ఇసుకను తరలించడాన్ని అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వినోద్‌, తహసీల్దార్‌, కథలాపూర్‌, సెల్‌ నంబర్‌: 6301287424

**వాట్సాప్‌ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్‌ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్‌ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

## జువ్వాడి రత్నాకర్‌రావుకు నివాళి





రత్నాకర్‌రావు విగ్రహాలకు నివాళి అర్పిస్తున్న కృష్ణారావు, ధర్మపురిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌..

కోరుట్ల/కోరుట్ల రూరల్‌/మల్లాపూర్‌/ధర్మపురి/బుగ్గారం: దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు జయంతి వేడుకలు కోరుట్ల,మల్లాపూర్‌, ధర్మపురి, బుగ్గారం మండలాల్లో శనివారం కాంగ్రెస్‌ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌ రావు 98వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. కోరుట్లలో వెటర్నరీ కళాశాల వద్ద గల రత్నాకర్‌ రావు విగ్రహానికి కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## స్థానిక సంస్థల్లో అన్ని స్థానాలు గెలుచుకోవాలి

కోరుట్ల రూరల్‌: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌ స్థానాలు కైవసం చేసుకోవాలని కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు.శనివారం పట్టణంలోని జువ్వాడి భవన్‌లో కోరుట్ల మండల కాంగ్రెస్‌ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశంలో కృష్ణారావు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అమలు చేస్తున్న కార్యక్రమాలు వివరించి ఓట్లు రాబట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, యువతకు ఉద్యోగాలు, ఉచిత బస్సు, రూ.500 కు గ్యాస్‌,తదితర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో కాంగ్రెస్‌ ప్రతినిధుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌ అధ్యక్షుడు కుంతం రాజం, ఏఎంసీ చైర్మన్‌ పన్నాల అంజిరెడ్డి, జిల్లా బీసీ సెల్‌ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు సత్యనాయణ, మున్సిపల్‌ మాజీ చైర్మన్‌ శీలం వేణు, కాంగ్రెస్‌ నాయకులు పాల్గొన్నారు.



జువ్వాడి భవన్‌లో మాట్లాడుతున్న కృష్ణారావు



బహుమతులు అందుకుంటున్న విజేతలు

## ముగిసిన దసరా క్రికెట్‌ టోర్నీ

సారంగాపూర్‌: బీర్‌పూర్‌ మండలం కొల్వాయిలో జరిగిన దసరా క్రికెట్‌ టోర్నీలో విజేతగా జై భవాని టీం నిలువగా, రన్నరప్‌గా సూపర్‌ కింగ్స్‌ నిలిచింది. మండలస్థాయిలో జరిగిన ఈ టోర్నీలో విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్‌ పొల్సాని నవీన్‌రావు, నాయకులు చిక్రం మారుతి, మంద సుభాష్‌, మెండు సతీష్‌, రౌతు రాజేందర్‌, మెండు హరీష్‌, క్రీడాకారులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్‌ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



మాట్లాడుతున్న లయన్స్‌క్లబ్‌ అధ్యక్షుడు రంజిత్‌

రాయికల్‌: లయన్స్‌క్లబ్‌ ఆధ్వర్యంలో శనివారం రాయికల్‌లో మెంటల్‌ హెల్త్‌ అండ్‌ వెల్‌ బిగినింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొత్తపల్లి రంజిత్‌ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ మాజీ మోర హన్మండ్లు, డీసీలు బత్తిని భూమయ్య, మ్యాకల రమేశ్‌, ప్రధాన కార్యదర్శి బోడుగం అంజిరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## నేడు రాయికల్‌లో పద సంచలన్‌

రాయికల్‌: ఆర్‌ఎస్‌ఎస్‌ శతజయంతి సందర్భంగా ఆదివారం రాయికల్‌ పట్టణంలో పథ సంచలన్‌ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్‌ఎస్‌ఎస్‌ కార్యకర్తలు శనివారం తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్‌ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.